కథలు
పద్దెనిమిది

# ఊహాచిత్రం

## అరిపిరాల సత్యప్రసాద్



# ఊహాచిత్రం

అక్కిరాల సత్యప్రసాద్

ప్రచురణలు

# Ooha Chitram



*An anthology of*

*short stories*

by

Aripirala Satyaprasad

Published by: Gna Prachuranalu

First edition: November, 2013

Cover Design: Sri Bapu, Anwar

Layout & DTP: Mallesh Sampangi

Printers: Anupama Graphics,
126, Shantinagar, Hyderabad
Ph: 040-23391364
Copies: In all leading book stores

e-books: www.kinige.com

Price: Rs. 120/-

---

satyaonline@gmail.com

aripirala.satyaprasad

palakabalapam.blogspot.com

+91 9966907771

# ఇదీ వరుస


❖ కథాప్రాసాదంలో సత్యప్రసాదాలు

❖ నా మాట

❖ నెనర్లు

| | |
|---|---|
| స్వప్న శేషం | 15 |
| తుది బంధం | 23 |
| ఐదు వందల రూపాయల నోటు | 28 |
| ఊహాచిత్రం | 35 |
| చిరాకు రామనాథం | 41 |
| ఏడు తరువాత.. | 47 |
| మంత్రిగారి సమాధి | 52 |
| చినుకులా రాలి... | 57 |
| వానర వీరుడు | 63 |
| చిలక రాయబారం | 72 |
| మబ్బుతునక | 76 |
| ఈరేశంగాడి ముచ్చట..!! | 82 |
| ఓపెన్ ట్రైప్ | 86 |
| మేరా భారత్ మహాన్ | 98 |
| పద్మావతీ శ్రీనివాసం | 101 |
| మంచినీళ్ళ బావి | 107 |
| కలిసివచ్చిన ఇల్లు | 117 |
| భూదేవతమ్మ | 125 |

❖ కథానుబంధం

# స్వప్న శేషం

**ఏ** అర్ధరాత్రో మెలకువ వచ్చినప్పుడు

చిక్కని చీకటిలో జారిపోయిన కలని నేను...

పూర్తికాని స్వప్న శేషాన్ని వెతుక్కుంటూ

ఆశను మోస్తూ తిరుగుతున్న గాలిపాటని...

"ఏం చేస్తున్నావ్?" అడిగింది దివ్య. తపస్సు చెదిరిన మహాఋషిలా నేను. సమాధానం ఇవ్వాలా వద్దా?

"మళ్లీ కవిత్వమా? పడుకోరాదూ... రెండు దాటింది"

"ఊఁ" అన్నాను. లైటార్పాను. నిద్రకి మెలకువకి మధ్య ప్రపంచంలో కేలండర్ ఒక గడిలోంచి ఇంకో గడిలోకి ప్రయాణం.

పరుగెడుతున్నాను. ఇంకా వేగంగా... గసపెడుతూ ఆయాసపడుతూ... ఇంకా ఇంకా... పరుగు... పరుగు...

తరుముతున్నది ఎవరో.... చేరాల్సింది ఎక్కడికో... ఏదీ తెలియని పరుగు. హైవేలో వెళ్తూ హారన్ కొడితే చెల్లా చెదరై పరుగెత్తిన గొర్రెల గుంపులో నేనూ ఒకణ్ణి... ఏ గుట్టచాటుకో తప్పించుకొని పోయిన గొర్రెపిల్లను వెతుక్కుంటూ పిచ్చిగా అరుస్తున్న కాపరిని... అంతం ఎక్కడో తెలియని తార్రోడ్డుని... చీకటి సొరంగంలో నిధులున్నాయని పరుగెత్తి పరుగెత్తి చివరికి అది సొరంగం కాదని గబ్బిలాల గుహ అని తెలుసుకొని వెనక్కి దారి వెతుక్కుంటున్న అభిమన్యుణ్ణి...

"ఆగద్దు... ఆగద్దు... ఆగితే నువ్వే మిగలవు... అభిమన్యుడిలా అంతం అయిపోతావు... పరుగెత్తు... పెరుగెత్తు... ఇంకా స్పీడుగా" దివ్య అరుస్తోంది.

ఆమె చుట్టూ గబ్బిలాలు తిరుగుతున్నాయి. నల్లటి చీకటి ఆమెను మింగేస్తోంది. క్రమంగా చీకట్లోకి కలిసిపోయిన దివ్య స్థానంలో చిన్న వెలుగు రేఖ. అది క్రమంగా విస్తరించి భయంకరమైన తెలుపు రంగుగా మారి సూదుల్లా వచ్చి కళ్లలో పొడుస్తుంటే...

మెలకువ వచ్చింది...!

"గుడ్ మార్నింగ్... కాఫీ తాగుతావా?" దివ్య నన్నే చూస్తూ అడిగింది. తలాడించాను.

రుచీ పచీ లేని బ్రేక్ ఫాస్ట్. అట్టముక్కల మధ్య నలిగిపోయిన ఫ్రూట్ జ్యూస్. తినక తప్పదు కదా..!

"ఏదన్నా మాల్‌కి వెళ్దామా" దివ్య అడిగింది.

"ఎందుకు? ఏమన్నా కొనాలా?"

"కొనడానికే వెళ్లాలా?... సరదాగా.."

"ఒద్దు... నాకు నచ్చదు..."

"ఏం నచ్చదు?" కోపం ఆమె గొంతులో.

"ఆ మాల్ తుడిచే ముసలాడు... గేటు బయట బుడగలమ్మే మాసిన బట్టల పిల్లాడు.. చినిగిపోయిన బట్టల్ని యూనిఫార్మ్‌తో కప్పుకునే సెక్యూరిటీ గార్డ్..."

"వాళ్లని ఎందుకు చూస్తావు?"

"ఏం చెయ్యమంటావు... వాళ్ల కాళ్ల కింద ఉండే భూమి ఒకప్పుడు వాళ్ల సొంతమేమో అనిపిస్తుంటుంది... మాల్ పేరుతో ఆక్రమించిన రియల్ ఎస్టేట్ దురాశకి వాళ్లంతా మూగ సాక్షుల్లా కనిపిస్తారు నాకు..."

"అవన్నీ కాదు... రంగు రంగుల ప్రపంచాన్ని చూడు... ప్రపంచం మొత్తం వడ్డించే రకరకాల ఆహారాన్ని చూడు..."

"ప్చ్.. నీకు పిజ్జా తెచ్చి సర్వ్ చేసే కుర్రాడు... ఆ హోటల్ వెనక పారేసిన ఉల్లితొక్కల మధ్య కూర్చొని ఇంటి నుంచి తెచ్చుకున్న చద్దన్నం తింటాడు తెలుసా?"

"నీతో వాదించలేను... పోనీ మల్టీప్లెక్స్...?"

"తెరలాగేవాడి జీవితానికి తెరదించేసిన ఏసీ రాక్షసి..."

"ఇంకేం చేద్దాం? వీకెండ్ రెండు రోజులు..."

"బతుకుదాం.."

"వస్తావా రావా?"

ఏం చెప్పాలి? ఇద్దర్లో ఒకరన్నా సంతోషంగా వుండచ్చు కదా? వస్తానన్నాను.

వీకెండ్ రంగులరాట్నం రెండు రోజులు తిరిగింది. తెల్లవారితే ఫార్మల్ బట్టలు. క్లీన్ షేవ్... టై... బూట్లు... పరుగు ప్రారంభం... చెరో దిక్కుకు...

"దించడం నా వల్ల కాదు... నువ్వు ఆటోలో వెళ్లిపో" చెప్పాను.

"ఈవినింగ్ కాన్ఫరెన్స్ వుంది. రాత్రికి లేటౌతుంది... హోటల్ నుంచి ఏమన్నా తెచ్చి వుంచుతావా?" అడిగింది హడావిడిలో మాటలు వదులుతూ.

"నాక్కూడా క్లైంట్ మీటింగ్ వుంది..."

"సర్లే... క్యాంటీన్‌లో ఏదో ఒకటి తినేస్తాలే... మరీ నువ్వు.."

"నేనూ అంతే..."

విడిపోతాం... కాదు కాదు... విడిపోయే ముందు యాంత్రికంగా పెట్టుకున్న ముద్దు బుగ్గలపైన మరకలుగా మాత్రమే మిగులుతుంది. ఆ తరువాత ఉద్యోగం బరువు లాప్‌టాప్‌గా మారి భుజానికి ఎక్కుతుంది.

ఎండిపోయిన కొమ్మ మీద నుంచి పంజరంలోకి వలసెళ్లిన పిట్టలమౌతాం. క్యూబికల్ జైల్లో కఠిన కారాగార శిక్ష... పరుగు... పరుగు... పరుగు...

"సార్ దిగండి..." ఆటోవాడు తట్టి లేపాడు. ఎదురుగా అద్దాల మేడ... మేడ మొత్తం గదులు... గది గదికి తలుపు. ఏ తలుపు తెరిస్తే రాకుమారి దొరుకుతుందో అని వెతికి వెతికి...

లిఫ్ట్‌లో పైకి కిందకి... కిందకి పైకి... మెట్లెక్కి... మెట్లు దిగి...

ఫాల్స్ సీలింగ్‌లో నించి పొడుచుకొచ్చిన వెలుగు చుక్కలు రాలిపడేదాకా...!!

"మిస్టర్ అనిల్... ఏం ఆలోచిస్తున్నారు?" రాకుమారిని బంధించిన మాయలఫకీర్ గొంతు.

"ఏం లేదు సార్..."

"ఆర్ యూ లాస్ట్ సమ్‌వేర్...??"

యామ్ ఐ లాస్ట్? ఆర్ డిడ్ ఐ లూస్ సమ్‌థింగ్...??? సమాధానం వెతుక్కోవాలే తప్ప ప్రశ్నలు అడగకూడదు.

"సారీ సార్..."

❖ ❖ ❖

"ఏంట్రా ఎప్పుడూ ఆలోచిస్తుంటావు?" ఒక స్నేహితుడు మెషిన్ కాఫీ తాగుతూ అడిగాడు.

"సమాధానం వెతుక్కోవాలే తప్ప ప్రశ్నలు అడగకూడదు..." చెప్పాను.

"ఇంకా కవిత్వం రాస్తున్నావా?"

"ఇంకా రాయడమేమిటి? కవిత్వం ప్రవాహం... మధ్యలో ఆగేందుకు అవకాశమే లేదు.."

"ఐ యాం సర్‌ప్రైజ్డ్... ఇంత భావుకత్వంతో ఈ కార్పొరేట్ ప్రపంచంలో ఎలా బతుకుతున్నావు రా?"

నేనొక వారధిని... శిథిలమైన వారధిని... జీవితానికి చావుకు మధ్య పరుచుకున్న కవిత్వాన్ని... ఐదు రోజుల పోరాటాన్ని... కొసమెరుపులా మెరిసే వారాంతపు భావుకుణ్ణి...!!

"ఏంటి మళ్లీ ఆలోచిస్తున్నావు?"

"ఏం లేదు... ఒక కాగితం ఇస్తావా?"

❖ ❖ ❖

బట్టలు కొంటున్నారు.

ఫాస్ట్ ఫుడ్ ఫాస్ట్ ఫాస్ట్‌గా కొంటున్నారు.

భూములు కొంటున్నారు.

గాలిలోకి లేచిన చిరునామాలు...

డూప్లే ఇళ్లకీ, పొడుగైన కార్లకీ నెల నెలా కరిగిపోయే సంపాదనలు...

అందమైన యక్షిణి మాయలో చిక్కుకున్న రాకుమారులు...

ఇక మిగిలింది నా లాంటి పిచ్చివాళ్లు...

అవును...

ఫైన్ ఆర్ట్స్ మర్చిపోయి ఎకనామిక్స్ మాత్రమే బోధించే జీవితపు విశ్వవిద్యాలయంలో భావుకత్వం ఇక భ్రమ.

భావుకుడు ఒక పిచ్చివాడు.

❖ ❖ ❖

"నీకేమైనా పిచ్చి పట్టిందా?" దివ్య అనే ఒక ఆడగొంతు.

"ఏం?"

"ఇప్పుడు మనకి పిల్లలు అవసరమా?" ఇప్పుడా గొంతులో ఆడతనం లేదు.

"అవసరానికి కంటామా?"

"నీ కవిత్వం వినే ఓపిక నాకు లేదు... ఇప్పుడిప్పుడు కెరీర్ దారిలో పడింది. ఈ పరిస్థితిలో మనకి ఇదంతా బర్డన్... నా వల్ల కాదు... ప్లీజ్ అర్థం చేసుకో..."

అర్థం చేసుకో...

ఎలా అర్థం చేసుకోమంటావు?

ఒక్క ఇంక్రిమెంట్ కోసం వద్దనుకున్న శిశువు

రేప్పొద్దున్న కలలో కనిపించి నిర్దయగా నన్ను చూసి నవ్వితే

సమాధానం నువ్వు చెప్తావా?

నా కలలోకి నువ్వు వస్తావా?

"నాకు ఈ పిల్స్ తెచ్చిపెట్టు... నేను చూసుకుంటాను..."

బయటెక్కడో గొడ్డలి ఆఖరి దెబ్బకి మహావృక్షం ఒకటి నేలకొరిగిన చప్పుడు...

❖ ❖ ❖

"ఈ నెల జీతం ఎక్కువ వచ్చినట్లుంది?" దివ్య అడిగింది.

"సేలరీ పెరిగింది..."

"అదే ఎందుకు?"

"ప్రమోషన్..."

"వాట్... నిజమా? చెప్పనేలేదు..."

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=2371](http://kinige.com/kbook.php?id=2371)**

* * *